క్లుప్తంగా

విద్యార్థినులకు ఉపకారవేతనాల పంపిణీ



తిరువూరు: స్థానిక జెడ్పీ బాలికోన్నత పాఠశాల విద్యార్థినులకు కెనరాబ్యాంకు తిరువూరు శాఖ విద్యాజ్యోతి పథకం కింద రూ.25వేల ఉపకార వేతనాలను మంగళవారం ఎమ్మెల్యే రక్షణనిధి చేతుల మీదుగా పంపిణీ చేశారు. 5వ తరగతి నుంచి 10వ తరగతి వరకు అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినులకు ఈ ఉపకారవేతనాన్ని అందజేసినట్లు హెచ్‌ఎం పీఎస్ఎన్ రాజు తెలిపారు. పాఠశాల రిటైర్డు తెలుగు ఉపాధ్యాయిని భానుమతి కూడా పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థినులకు నగదు ప్రోత్సాహకాలను అందజేశారు.

విద్యార్థులకు ప్రశంసాపత్రాలు

మునుకుళ్ల(తిరువూరురూరల్): మండలంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో గత మార్చిలో జరిగిన పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు యదార్థ ఫౌండేషన్ నిర్వాహకులు మంగళవారం ప్రశంసాపత్రాలు అందజేశారు. పాఠశాలకు చెందిన పీ శరణ్య, దివ్యశ్రీరెడ్డి, బీ రేణుకలకు సర్టిఫికెట్లను సర్పంచ్ కుమారి, పీఏసీఎస్ చైర్మన్ వెదురు గోపిరెడ్డి, పాఠశాల హెచ్‌ఎం బీ వీరభద్రరావు, యదార్థ ఫౌండేషన్ చైర్మన్ కరుణాకర్ అందజేశారు.

స్వర్ణామృతప్రాసన చుక్కల మందు పంపిణీ



గంపలగూడెం: త్రిదిండి చిన్న జియర్‌స్వామి ఆదేశానుసారం గంపలగూడెం జెట్‌వికాస తరంగిణి ఆధ్వర్యంలో గంపలగూడెంలో చిన్నారులకు స్వర్ణామృతప్రాసన చుక్కల మందు ఉచితంగా పంపిణీ చేశారు. స్థానిక వర్తక సంఘం భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో వికాస తరంగిణి అధ్యక్షురాలు కొల్లా కృష్ణకుమారి, వికాస తరంగిణి మహిళలు 72మంది చిన్నారులకు ఆయుర్వేద చుక్కల మందు వేశారు. పుష్యమి నక్షత్రం రోజు ఈచుక్కల మందు తీసుకోవడం ద్వారా పిల్లలో జ్ఞాపకశక్తి, రోగనిరోధకశక్తి పెంపొందుతుందని, వంశపారపర్యంగా వచ్చే అనేక జబ్బులు దూరం అవుతాయని కృష్ణకుమారి తెలిపారు.

ఎమ్మెల్యే వసంతకు ఆత్మీయ స్వాగతం

ఇబ్రహీంపట్నం: మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ అమెరికా పర్యటన ముగించుకుని స్వదేశం చేరారు. హైదరాబాద్‌లోని శంషాబాద్ ఎయిర్ పోర్టుకు మంగళవారం చేరుకున్న ఆయనకు నియోజవర్గానికి చెందిన వివిధ మండలాల వైఎస్సార్ సీపీ నాయకులు హైదరాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకుని పుష్పగుచ్ఛాలతో ఆత్మీయ స్వాగతం పలికారు. సచివాలయాల కన్వీనర్ లంకే అంకమోహనరావు, మండల కన్వీనర్ సాంబశివరావు, జెడ్పీటీసీ సభ్యుడు విజయభాస్కర్‌రెడ్డి, పాలడుగు దుర్గాప్రసాద్, దయాకర్, బాలాజీ స్వాగతం పలికారు.

బాస్కెట్‌బాల్ కోర్టు ప్రారంభం



మునునూరు: గ్రామీణ విద్యార్థులకు బాస్కెట్‌బాల్ క్రీడలో తర్ఫీదు, కోర్టు నిర్మాణం అభినందనీయమని రమణక్కపేట సర్పంచ్ రంగు ధనలక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు దుర్గాభవాని అన్నారు. రమణక్కపేట జెడ్పీ హైస్కూల్లో హెచ్‌ఎం పీవీఎస్ రామకృష్ణ ఆధ్వర్యంలో బాస్కెట్‌బాల్ కోర్టు, క్రీడా ప్రాంగణాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా హైస్కూల్లో బాస్కెట్‌బాల్ క్రీడకు నాంది పలికిన పీఈటీ వాకా నాగరాజును అభినందించారు. అనంతరం ఎంపీటీసీ సభ్యురాలు దుర్గాభవాని పాఠశాలకు సొంత నిధులతో కొనుగోలు చేసిన ఆరు కుర్చీలను హెచ్‌ఎంకు అందజేశారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఇంగ్లిష్ టీచర్ వాణికుమారి పదో తరగతిలో ఉత్తమ మార్కులతో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. సొసైటీ అధ్యక్షుడు లక్ష్మయ్య, ఉప సర్పంచ్ సత్యనారాయణ, ఎస్ఎంసీ చైర్మన్ మురళీ, నాయకుడు కరంచంద్ గాంధీ పాల్గొన్నారు.

బెవర స్వాతికి అభినందనలు

లబ్బీపేట(విజయవాడతూర్పు): శ్రీకాకుళం జిల్లా పొందూరు సచివాలయం వెటర్నరీ అసిస్టెంట్‌గా పనిచేస్తూ రాష్ట్రస్థాయి అవార్డును అందుకున్న బెవర స్వాతిని మంగళవారం నాగవంశీయులు ఘనంగా సత్కరించారు. ఆమె విజయవాడలోని సచివాలయాల ప్రధాన కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాగవంశం కార్పొరేషన్ చైర్‌పర్సన్ అప్పల కొండమ్మ ఆధ్వర్యంలో సంఘ నేతలు సత్కరించారు.

మహనీయుల త్యాగఫలమే స్వాతంత్ర్యం



నూజివీడు చిన్నగాంధీబొమ్మ సెంటర్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు



తిరువూరు నియోజకవర్గ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగురవేసిన ఎమ్మెల్యే రక్షణనిధి

ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు

నూజివీడు: ఎందరో మహనీయుల త్యాగఫలమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యమని ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పట్టణంలోని చిన్నగాంధీ బొమ్మ, పెద్దగాంధీబొమ్మ సెంటర్లలో, ప్రాచీన గుర్రం గేటు వద్ద మంగళవారం ఎమ్మెల్యే జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1783 లోనే నూజివీడుకు చెందిన జమిందార్ నారయ అప్పారావు దేశంలోనే ప్రప్రథమంగా బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా వారిపై తిరగబడ్డారని, బ్రిటిష్‌వారిపై అప్పట్లో 21 రోజులు యుద్ధం చేశారన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ ఈడే అశోక్‌కుమార్‌గౌడ్, సీఐలు అంకబాబు, ఎంవీవీఎస్ఎన్‌మూర్తి, మున్సిపల్ వైస్‌చైర్మన్లు సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, కో-ఆప్షన్ సభ్యుడు మురళీకృష్ణ పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో మంగళవారం బైక్ ర్యాలీ నిర్వహించారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో..

సబ్‌కలెక్టర్ కార్యాలయంలో సబ్‌కలెక్టర్ ఆదర్శ్ రాజీంద్రన్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ప్రతిభ చూపిన సిబ్బందికి ప్రశంసాపత్రాలను అందజేశారు.

మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ రామిశెట్టి త్రివేణీదుర్గ జాతీయ పతాకాన్ని ఎగురవేయగా, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ అబ్దుల్ రషీద్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. కోర్టుభవనాల ఆవరణలో 15వ అదనపు జిల్లా జడ్జి ఎ.నాగశైలజ, ట్రిపుల్ ఐటీలో డైరెక్టర్ ఆచార్య జీవీఆర్ శ్రీనివాసరావు, కృష్ణా యూనివర్సిటీ పీజీ కేంద్రంలో ప్రిన్సిపాల్ ఆచార్య ఎంవీ బసవేశ్వరరావు, డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ ఈడే అశోక్‌కుమార్‌గౌడ్, సీఐ కార్యాలయంలో రూరల్ సీఐ ఆర్.అంకరాజు, పట్టణ పోలీస్‌స్టేషన్‌లో సీఐ ఎంవీవీఎస్ మూర్తి, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ ఆరేపల్లి శిరీష, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ డీవీఎస్ యల్లారావు జాతీయ పతాకాలను ఎగురవేశారు.

మునునూరులో..

మునునూరు: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, సచివాలయాలు, సొసైటీలు, పార్టీ కార్యాలయాలవద్ద అధికారులు, ప్రజా ప్రతినిధులు, పార్టీల నాయకులు, ఎస్ఎంసీ చైర్మన్లు, ఉపాధ్యాయులు, జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.

మునునూరు మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీఓ జి.రాణి ఆధ్వర్యంలో ఎంపీపీ రాపర్ల కృష్ణకుమారి, వైస్ ఎంపీపీలు రాజానాయన, పి.గంగాధర్ పతాకావిష్కరణ చేశారు. జెడ్పీ హైస్కూల్లో హెచ్‌ఎం సునీల ఆధ్వర్యంలో జెడ్పీటీసీ సభ్యుడు డా.వరికూటి ప్రతాప్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

మైలవరంలో..

మైలవరం: మహనీయుల త్యాగఫలితంగా మన దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని ఏఎంసీ చైర్మన్ అప్పిడి సత్యనారాయణరెడ్డి అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని మైలవరం మార్కెట్ యార్డులో అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులుతో కలిసి మంగళవారం ఆయన జాతీయ జెండా ఆవిష్కరించారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ప్రజాప్రతినిధులు జాతీయ జెండా ఆవిష్కరించారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు జీ వెంకట్రావు, పట్టణ అధ్యక్షుడు నారాయణరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు తిరుపతి రావు, వైస్ ఎంపీపీ షేక్ రహీమ్ పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ ఇస్లావత్ ప్రసన్నరాణిస్వామి, ఎంపీడీఓ లక్ష్మీకుమారి, సిబ్బంది పాల్గొన్నారు. ప్రెస్ క్లబ్‌లో జరిగిన కార్యక్రమంలో అధ్యక్షుడు పీ మురళీబాబు, కమిటీ సభ్యులు వైడీపీ రెడ్డి, చైతన్య, చండీప్రసాద్, కృష్ణప్రసాద్, బాలు, రవికుమార్ పాల్గొన్నారు.

గ్రామాల్లో..

తిరువూరురూరల్: స్వాతంత్ర్య దినోత్సవాన్ని తిరువూరు మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కోకిలంపాడు, మునుకుళ్ల, లక్ష్మీపురం, మల్లేల, వావిలాల, అక్కపాలెం, కొమ్మిరెడ్డిపల్లి, ముష్టికుంట్ల తదితర గ్రామాల్లో సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, పీఏసీఎస్ అధ్య క్షులు, పాఠశాల యాజమాన్య కమిటీల చైర్మన్లు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. మునుకుళ్ల సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంటు గణేష్‌కు స్వాతంత్ర్యదినోత్సవ సందర్భంగా ప్రకటించిన ఉత్తమ సేవా ప్రశంసాపత్రాన్ని కలెక్టరు ఢిల్లీరావు అందజేశారు.

మువ్వన్నెల జెండా రెపరెపలు

గంపలగూడెం: స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా గంపలగూడెం మండల పరిషత్ కార్యాలయం, ఎమ్మార్వో, వెలుగు కార్యాలయాల వద్ద ఎంపీపీ గోగులమూడి శ్రీలక్ష్మి, జెడ్పీ ఉన్నత పాఠశాలలో జెడ్పీటీసీ సభ్యుడు కోట శామ్యూల్, పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ కోట పుల్లమ్మ, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై రాంబాబు, తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆర్ఐ వీరభద్రం, బస్టాండ్‌సెంటర్ గాంధీజీ విగ్రహం వద్ద ఆర్యవైశ్యసంఘం మండల అధ్యక్షుడు చిన్నసత్యం బాబు, వర్తకసంఘం వద్ద అధ్యక్షుడు సుబ్బారావు జాతీయ జెండాను ఆవిష్కరించారు.



బూరుగుగూడెంలో జాతీయ జెండా ఎగుర వేస్తున్న దేశిరెడ్డి

విస్సన్నపేటలో..

విస్సన్నపేట: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ పిల్లి మెర్సీవనజాక్షి జాతీయ జెండా ఎగురవేశారు. జెడ్పీ హైస్కూల్‌లో, వైఎస్సార్ క్రాంతి పథం కార్యాలయం వద్ద జెడ్పీటీసీ సభ్యుడు భీమిరెడ్డి లోకేశ్వరరెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ నాగమల్లేశ్వరి, కేడీసీసీ బ్యాంక్ వద్ద కేడీసీసీబీ డైరెక్టర్ భూక్యా రాణి, సహకార సంఘం కార్యాలయం వద్ద సొసైటీ అధ్యక్షుడు రెడ్డి ముత్యాల రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బి చంద్రశేఖర్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై సత్యనారాయణ జాతీయ జెండా ఎగురవేశారు.

జి.కొండూరులో..

జి.కొండూరు: స్వాతంత్ర్య దినోత్సవాన్ని మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. జి.కొండూరు మండల పరిషత్, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఎంపీపీ వేములకొండ లక్ష్మీతిరుపతమ్మ పలు జెడ్పీ హైస్కూళ్లలో జెడ్పీటీసీ సభ్యుడు మందా జక్రధర రావు జాతీయ జెండాను ఎగురవేశారు.

రెడ్డిగూడెంలో..

రెడ్డిగూడెం: స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను మరువలేనివని జెడ్పీటీసీ సభ్యుడు పాలంకి విజయభాస్కరరెడ్డి అన్నారు. రెడ్డిగూడెం మండలం పరిషత్ కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, వెలుగు కార్యాలయం, ప్రాథమిక వ్యవసాయ సహకార కార్యాలయం, పంచాయతీ కార్యాలయం వద్ద జెడ్పీటీసీ సభ్యుడు విజయభాస్కరరెడ్డి, ఎంపీపీ రామినేని దేవిప్రవణ్యలు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు తిరుపతిరావు జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

రవీంద్రభారతి స్కూలులో..

మొగల్రాజపురం(విజయవాడతూర్పు): స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని నేటి యవతరం ముందుకు సాగాలని రవీంద్రభారతి స్కూల్ నున్న బ్రాంచ్ హెచ్‌ఎం రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. నున్నలోని రవీంద్రభారతి పబ్లిక్ స్కూల్ ఆవరణలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రాజ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి దేశభక్తిని పెంపొందించుకోవాలన్నారు. స్కూల్‌లోని ప్రైమరీ విభాగం విద్యార్థులు వివిధ వేషాధారణల్లో ఆకట్టుకున్నారు.

ఎ.కొండూరులో..

ఎ.కొండూరు: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీపీ కాలసాని నాగలక్ష్మి, ఎంపీడీఓ కేఏఎస్ రవికాంత్, మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ చాట్ల వెంకటేశ్వర్లు, చీమలపాడులో జెడ్పీ హైస్కూలు, పీఏసీఎస్‌లలో జెడ్పీటీసీ భూక్య గనియా, మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి స్వాతి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై అంకారావు, కంభంపాడు పీఏసీఎస్‌లో పీఏసీఎస్ అధ్యక్షుడు నరెడ్ల వీరారెడ్డి, కంభంపాడు జెడ్పీహెచ్ఎస్‌లో సచివాలయంలో సర్పంచ్ కోట పుల్లమ్మ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో వైస్ ఎంపీపీలు గుంటక శివారెడ్డి, సిద్దం పద్మ పాల్గొన్నారు.

చాట్రాయిలో..

చాట్రాయి: స్వాతంత్ర్య దిన వేడుకలను మండలంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. బూరుగుగూడెం, పోతనపల్లి, విజయవాడ పోరంకిలో ఏపీ కో-ఆపరేటివ్ యూనియన్ రాష్ట్ర చైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు. పోలవరంలో జెడ్పీటీసీ సభ్యుడు చెలికాని అనూషా, పీఏసీఎస్ చైర్మన్ చెలికాని బాబ్జీ, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ లంకా నిర్మల, ఎంపీడీఓ కె దుర్గాప్రసాదు, చాట్రాయిలో సర్పంచ్ దామెర ఉషా, చనుబండ హైస్కూల్లో 10వ తరగతి ఫలితాల్లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు వరుసగా రూ.3 వేలు, రూ.2వేలు, రూ.వెయ్యి చొప్పున డాక్టర్ కొత్తగుండ్ల రాజగోపాల్, తరగతుల వారీగా ప్రథమ, ద్వితీయ, తృతీయస్థానాల్లో మార్కులు వచ్చిన వారికి మోరంపూడి నాగేశ్వరావు నగదు బహుమతులు అందచేశారు. మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ విశ్వనాథరావు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై స్వామి జాతీయ జెండాలు ఎగురవేశారు.

స్వాతంత్ర్య ఫలాలు పేదలకందాలి

ఎమ్మెల్యే రక్షణనిధి

తిరువూరు: స్వతంత్ర భారతావనిలో పేదలందరికీ సంక్షేమ ఫలాలందించడమే ప్రభుత్వ ధ్యేయమని తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తిరువూరు నియోజకవర్గ కార్యాలయంలో, జెడ్పీ బాలికోన్నత పాఠశాల, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం, తిరువూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యే జాతీయ పతాకాన్ని మంగళవారం ఆవిష్కరించారు. గత నాలుగున్నరేళ్లలో రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు పథకాలతో ప్రజల ఆర్థిక పరిస్థితి మెరుగుపడిందని, పేదల జీవనప్రమాణాలలో చాలా వ్యత్యాసం వచ్చిందన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శీలం నాగనర్సిరెడ్డి, మండల పరిషత్ అధ్యక్షురాలు గద్దల భారతి, జెడ్పీటీసీ సభ్యుడు యరమల రామచంద్రారెడ్డి, నగరపంచాయతీ వార్డు కౌన్సిలర్లు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు. తిరువూరు కోర్టు ఆవరణలో జడ్జి మోతీలాల్, రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డీఓ ప్రసన్నలక్ష్మి, ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో ప్రిన్సిపాల్స్ సుశీలరావు, మురళీకృష్ణ, నగరపంచాయతీ కార్యాలయంలో చైర్‌పర్సన్ గత్తం కస్తూరిబాయి జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలు, పాఠశాలలు, కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. తిరువూరు తహసీల్దారు సురేష్‌బాబు, ఇన్‌చార్జి ఎంపీడీఓ నాగేశ్వరరావు, ఎస్సై సతీష్, ప్రభుత్వ డిగ్రీకళాశాల జూనియర్ అసిస్టెంట్ కొత్తపల్లి మహేష్, ఎంపీడీఓ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ వీరబ్రహ్మం ఉత్తమ సేవలందించినందుకు జిల్లా కలెక్టర్ నుంచి ప్రశంసాపత్రాలను స్వీకరించారు.



రవీంద్రభారతి స్కూల్లో వివిధ వేషధారణలో చిన్నారులు



విస్సన్నపేట మండలపరిషత్ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఎగురవేసిన ఎంపీపీ మెర్సీవనజాక్షి



జి.కొండూరు పంచాయతీ కార్యాలయం వద్ద జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న ఎంపీపీ లక్ష్మీతిరుపతమ్మ



గంపలగూడెంలో జెండాకు సెల్యూట్ చేస్తున్న ఎంపీపీ శ్రీలక్ష్మి



మునునూరులో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ, ఎంపీడీఓ

అమరు వీరుల త్యాగఫలమే స్వాతంత్ర్యం

ఇబ్రహీంపట్నం: అమరవీరుల త్యాగఫలం మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యం అని ఎంపీపీ పాలడుగు జోత్స్న అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎంపీపీ కార్యాలయం, గుంటుపల్లి పంచాయతీ, స్థానిక జెడ్పీ పాఠశాల వద్ద త్రివర్ణపతాకం ఆవిష్కరించి ఉత్తమప్రతిభ చూపిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఎంపీడీఓ రామకృష్ణ నాయక్, ఈఓపీఆర్డీ మనోజ్, వైస్ ఎంపీపీ బండి నాగమణి, పఠాన్ నాగులు పాల్గొన్నారు. ఇబ్రహీంపట్నంలో లంకే అంకమోహనరావు, కొండపల్లిలో వార్డు కౌన్సిలర్‌లు, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు జెండా వందనం చేశారు. ఆర్టీసీ డిపోలో మేనేజర్ సుబ్రహ్మణ్యం జెండా ఆవిష్కరించి ప్రశంసాపత్రాలతో ఉద్యోగులను సత్కరించారు.



ఇబ్రహీంపట్నంలో ప్రశంసాపత్రాలతో ఉద్యోగులను సత్కరించిన ఎంపీపీ జోత్స్న, ఎంపీడీఓ రామకృష్ణనాయక్



మైలవరం ఏఎంసీలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న చైర్మన్ అప్పిడి సత్యనారాయణరెడ్డి



ఎ.కొండూరు ఎంపీడీఓ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ నాగలక్ష్మి



రెడ్డిగూడెం ఎంపీడీఓ కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు విజయభాస్కరరెడ్డి

భూముల రీసర్వే యజమానులకు వరం

నూజివీడు: జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకం ద్వారా చేస్తున్న భూముల సమగ్ర రీసర్వే యజమానులకు వరమని ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. మండలంలోని మర్రిబంధంలో జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకం కింద భూముల రీసర్వే పూర్తయిన సందర్భంగా మంగళవారం పలువురు గృహ, నివేశన స్థలాల యజమానులకు ఎమ్మెల్యే ఆస్తి హక్కు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతాప్ మాట్లాడుతూ గ్రామంలో 637 మంది గృహాల యజమానులకు ఆస్తి హక్కు పత్రాలను అందజేసినట్లు తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి భూముల సర్వే చేయడం జరుగుతోందని, ఈ సర్వే అనంతరం ఎలాంటి భూముల అవకతవకలకు ఆస్కారం ఉండబోదన్నారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ కృష్ణంరాజు, ఎంపీడీఓ వీఏ విజయ్‌కుమార్, తహసీల్దార్ యల్లారావు, సర్పంచ్ వడ్డాది త్రినాథరావు, ఈఓఆర్డీ టీ సరస్వతి, పంచాయతీ కార్యదర్శి శ్యామ్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు పోలిమెట్ల శివ, నాయకులు వడ్డాది త్రినాథరావు, రమేష్ పాల్గొన్నారు.



మర్రిబంధంలో గ్రామస్తులకు ఆస్తి హక్కు పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే మేకా ప్రతాప్ అప్పారావు

క్రికెట్ స్టేడియం అందుబాటులోకి తెచ్చేందుకు కృషి

నూజివీడు: పట్టణంలో క్రికెట్ స్టేడియం అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు చెప్పారు. పట్టణంలోని గురుకుల పాఠశాల పక్కన ఉన్న తొమ్మిది ఎకరాల స్టేడియం స్థలంలో రూ.1.20 కోట్లతో జరుగుతున్న గ్రౌండ్ అభివృద్ధి పనులను మంగళవారం నాయకులు, కార్యకర్తలు వెంట రాగా ఎమ్మెల్యే ప్రతాప్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటస్థలాన్ని చదునుచేయడం, పిచ్‌ను ఏర్పాటుచేసి గ్రీన్ గ్రాస్‌ను పెంచడంతో పాటు చుట్టూ ఫెన్సింగ్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. దీని అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రూ.2 కోట్లు మంజూరు చేశారన్నారు. క్రికెట్ గ్రౌండ్‌ను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేసినట్లయితే నూజివీడు అభివృద్ధిలో మరొక ఆభరణంగా మారుతుందన్నారు. ఇక్కడ స్టేడియం నిర్మాణం కోసం 2005వ సంవత్సరం నుంచి కృషి చేస్తున్నామని, వైఎస్సార్ ప్రభుత్వం అప్పట్లో రూ.50 లక్షలు మంజూరు చేసిందన్నారు. నూజివీడు పట్టణాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు నిరంతరం శ్రమిస్తున్నామన్నారు. ఏరియా ఆసుపత్రిలో రూ.22కోట్లతో నూతన భవనాన్ని నిర్మిస్తున్నామని, రూ.25 కోట్లతో బైపాస్ రోడ్డును నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ ఈడే అశోక్‌కుమార్‌గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్లు సత్యనారాయణ, కొమ్ము వెంకటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ మైనారిటీ విభాగం ఏలూరు జిల్లా అధ్యక్షుడు పిళ్లా చరణ్, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు శీలం రాము పాల్గొన్నారు.

లోక కల్యాణార్థం రుద్ర చండీ హోమం

మధురానగర్(విజయవాడసెంట్రల్): చుట్టుగుంట అల్లూరి సీతారామరాజు వంతెన సమీపంలోని శ్రీ కనక దుర్గ దేవాలయంలో శివతీర్థ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యాన మంగళవారం అంగిరేకుల గొల్లభామ నాగేశ్వరరావు సహకారంతో లోక కళ్యాణార్థం రుద్ర చండీ హోమం, లక్ష్మీనారాయణ హోమం జరిగింది. ఎమ్మెల్యే మల్లాది విష్ణు ముఖ్య పూజలు చేశారు.

శ్రీదత్తసాయి మందిరంలో..

అధిక శ్రావణం అమావాస్య సందర్భంగా పసుపుతోట శ్రీదత్తసాయి మందిరంలో విశేషంగా హోమాలు, ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమాలను మందిర వ్యవస్థాపకుడు తంగెళ్లమూడి వీర మోహనరావు పర్యవేక్షించారు.

ఉత్సాహంగా చిత్రలేఖనం పోటీలు

లబ్బీపేట(విజయవాడతూర్పు): విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించేలా అన్న సంతర్పణ సమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు మంగళవారం చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. కస్తూరిబాయిపేటలోని నవోదయ ఇంగ్లిష్ మీడియం స్కూల్‌లో నిర్వహించిన ఈ పోటీల్లో 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజేతలకు ఆడిటర్ పెనుగొండ సుబ్బారాయుడు, స్కూల్ అధినేత శ్రీధర్‌రెడ్డి చేతుల మీదుగా బహుమతులతో పాటు పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ సర్టిఫికెట్‌లు అందజేశారు. ట్రస్ట్ అధ్యక్షుడు గుండు దిలీప్, కోశాధికారి గోపాలుని రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ చిన్నారులకు వస్త్రాల పంపిణీ

మధురానగర్(విజయవాడసెంట్రల్): భానునగర్ అంగన్‌వాడీ సెంటర్‌లో మంగళవారం డాక్టర్ బ్రహ్మదేశం సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యాన చిన్నారులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు వసంతకుమార్ జెండా వందనం చేసి పండ్లు మిఠాయిలు, నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ కార్యదర్శి కె.రాము, కోశాధికారి జి.ఏడుకొండలు, అంగన్‌వాడీ టీచర్ తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

